786) బౌళి

ప॥ నన్ను నెవ్వరు గాచేరు నాటిపగెంతురుగాక । నిన్న నేడీరోతలైతే నీతియౌనా నాకును ॥

చ॥ దేవుడ నేనేయంతా తిరిగే నాస్తికుడనా । దేవతలకు మొక్కబోతే నిక నగరా ।
కావించి యింద్రియములే గతెని యిన్నాళ్లు నుండి । ఆ అవల జితేంద్రియుడనంటే నవి నగవా ॥

చ॥ కర్మము దొల్లిసెయక కడుదూరమైన ఇక నా । కర్మము సేయగబోతే కర్మమే నగదా ।
దుర్మతి సంసారినై తొయ్యలులకు మొహించి । అర్మిలి దూషించితేను అటె వారు నగరా ॥

చ॥ నేనే స్వతంత్రుడనంతా నిండుదానాలెల్ల మాని । పూని యిక జేయబోతే పొంచి యవి నగవా ।
నే నిన్నిటా సిగ్గువడి నీమరగు చొచ్చితిని । అనుకొని శ్రీవేంకటాధిపుడ కావవే ॥